క్లుప్తంగా

సందడిగా సంక్రాంతి సంబరాలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

నెల్లిమర్ల: పట్టణంలోని సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సందడిగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంబరాల్లో భాగంగా విద్యార్థినులకు రంగవల్లి, మెహందీ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో అలంకరించారు. భోగి మంటను వేసి, చలి కాచుకున్నారు. విద్యార్థుల సాంప్రదాయ వేషధారణలు అలరించాయి. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

18 నుంచి సీఐటీయూ సభలు



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

నెల్లిమర్ల: కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ నెల 18 నుంచి 21వ వరకునిర్వహించే సీఐటీయూ అఖిల భారత మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నగర కార్యదర్శి బి.రమణ పిలుపునిచ్చారు. సభలను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలోని ఏపీ బెవరేజస్ ప్రాంగణంలో సీఐటీయూ పతాకాన్ని స్థానిక కళాసీలతో కలిసి ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ప్రధానమంత్రి మోదీ ప్రజలను మోసగించి, దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కార్మిక హక్కుల రక్షణకు దేశ వ్యాప్తంగా ఐక్య పోరాటాలు చేపట్టడానికే అఖిల భారత సభలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అప్పన్న, రామకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

జీఓ - 1ని రద్దు చేయాలి

మక్కువ: రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఓ నంబర్-1 ని రద్దు చేయాలని రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. దీనిపై మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బేబిరాణి, సుబ్బరావమ్మ, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యవేక్షణ పేరుతో వేధింపులు ఆపాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, వైఎస్సార్ సంపూర్ణ పోషణ చార్జీలు పెంచాలని వంటకు అవసరమైన గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. మానసిక ఒత్తిడితో అంగన్‌వాడీలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఉప విద్యాశాఖాధికారి వాసుదేవరావు

భోగాపురం: మండలంలోని పోలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉప విద్యాశాఖాధికారి టి.వాసుదేవరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మేటివ్ – 1 అసెస్‌మెంట్ పరీక్షలను పరిశీలించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలకు ఎటువంటి ఒత్తిడి లేకుండా సన్నద్ధం కావాలని సూచించారు. ప్రిన్సిపాల్ బి.ఇందిరాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్చి 6 నుంచి కనకదుర్గమ్మ జాతర

భోగాపురం: మండల కేంద్రం భోగాపురంలో వెలసిన కనకదుర్గమ్మ జాతరను నిర్వహించేందుకు పెద్దలు ముహూర్తం నిర్ణయించారు. మార్చి 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు గ్రామ దేవత కనకదుర్గమ్మ జాతరను నిర్వహించడానికి పెద్దలు, స్థానిక నాయకులు కందుల రఘుబాబు ఇంట్లో మంగళవారం ముహూర్తం ఖరారు చేశారు. మార్చి 6, 7, 8 తేదీలో మూడు రోజులు పాటు జాతర నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కొమ్మూరు సుబోషణరావు, ఆళ్ల విశ్వేశ్వరరావు, ఉదయబాబు, పడాల బానుప్రకాశ్, పడాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

విజయనగరం ఫోర్ట్: రక్తదానం ప్రాణదానమని రోటరీ క్లబ్ పూర్వపు గవర్నర్ ఆర్‌కె. జైన్ పేర్కొన్నారు. స్థానిక తిరుమల మెడి కవర్ ఆస్పత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తదానం సామాజిక బాధ్యతన్నారు. అపోహలు విడనాడి ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. మనిషి మాత్రమే ఆపదలో సాటి మనిషికి రక్తం ఇచ్చి ప్రాణాలు కాపాడగలడని అన్నారు. కార్యక్రమంలో సెంటర్ అడ్మినిస్ట్రేటర్ పద్మకుమార్, డాక్టర్ పి.ఎస్.వి.రామారావు, జి.రామారావు, శరత్‌కుమార్ పాత్రో, అబ్దుల్ రవూఫ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కష్టాలకు చెక్

- రూ 1.10 కోట్లతో నూతన రిజర్వాయర్ నిర్మాణం
- 500 కిలోలీటర్ల సామర్థ్యం ట్యాంకును ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



ట్యాంకర్ వద్ద కుళాయిని ప్రారంభిస్తున్న మేయర్ విజయలక్ష్మి, చిత్రంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: జిల్లా కేంద్రమైన విజయనగరంలో ప్రజలందరికీ తాగు నీటిని సరఫరా చేయటమే లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపడుతోంది. డిప్యూటీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి ఆలోచనల మేరకు 4వ డివిజన్ వ్యాసనారాయణ మెట్ట ప్రాంతంలో ఏపీఎంపీడీ పథకంలో భాగంగా రూ.1.10 కోట్లతో నిర్మించిన 500 కిలో లీటర్ల సామర్థ్యం కలిగిన నూతన రిజర్వాయర్ ప్రారంభమైంది. నగరంలోని 3, 4, 11 డివిజన్ పరిధిలో గల పరిధిలో పీవీజీ నగర్, పూల్‌బాగ్ కాలనీ, కాటవీధి ప్రాంతాలకు తాగు నీటి సరఫరా చేసే రిజర్వాయర్‌ను మంగళవారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కార్పొరేషన్ కమిషనర్ రెడ్డి శ్రీరాములనాయుడు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి. రాజేష్ ప్రారంభించారు. ముందుగా రిజర్వాయర్ శిలఫలకాన్ని కోలగట్ల ఆవిష్కరించగా.. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి చేతుల మీదుగా కుళాయిల ద్వారా నీటిని విడుదల చేశారు.

అన్ని ప్రాంతాలకు తాగు నీరు

నగరంలోని అన్ని ప్రాంతాలకు తాగు నీటి సరఫరా అందించటమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఏపీ శాసన సభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. మంగళవారం విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో రూ.1.10 కోట్లతో నిర్మించిన 500 కిలోలీటర్ల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్‌ను ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలను మభ్యపెట్టే విధంగా పైప్‌లైన్‌లు వేసి తాగు నీరు ఇవ్వకుండా అప్పటి పాలకులు చేతులు దులుపుకున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నగర ప్రజలందరికీ తాగు నీటిని అందించటంలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో కుళాయిలు వేయించుకున్న వారితో నూతనంగా కుళాయిలు వేయించుకుంటున్న వారికి తాగు నీటిని సరఫరా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఇందుకోసం 600 ఇంటర్ కనెక్షన్‌లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వ్యాస నారాయణమెట్టలో నిర్మించిన 500 కిలో లీటర్ల రిజర్వాయర్ ద్వారా ప్రస్తుతం 1500 కుళాయిలకు తాగు నీటి సరఫరా అందించటం జరుగుతుందని, వాస్తవానికి రిజర్వాయర్ సామర్థ్యం మేరకు మరో 1500 వరకు కుళాయి కనెక్షన్‌లు నూతనంగా మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు, 2వ డివిజన్ కార్పొరేటర్ బి.ఆనందరావు, 3వ డివిజన్ కార్పొరేటర్ వజ్రపు సత్యగౌరి, వైఎస్సార్‌సీపీ విజయనగరం పార్లమెంటరీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.శ్రీనివాసరావు, డీఈఈ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు మరింత ప్రాధాన్యత

- వైఎస్సార్‌సీపీ నాయకులు అవనాపు విజయ్, పిళ్లా విజయ్‌కుమార్



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు విజయ్, విజయ్‌కుమార్

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయంగా బీసీలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తారని వైఎస్సార్‌సీపీ నాయకులు అవనాపు విజయ్, పిళ్లా విజయ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికే బీసీలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం తరువాత జిల్లాలో మొదటి సారిగా దివంగత అవనాపు సూరిబాబు పార్టీ జెండా పట్టిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న 2024 ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం దక్కుతుందని ఆశిస్తున్నామన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్‌లు గాదు అప్పారావు, పొట్నూరు పద్మ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్

నెల్లిమర్ల: మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీకేఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. మద్యం, గంజాయి, ఖైనీ, గుట్కా, డ్రగ్స్ వినియోగం వల్ల యువత జీవితాలు నాశనమవుతాయన్నారు. శారీరకంగా, మానసికంగా అనారోగ్యానికి గురవ్వడమే గాకుండా మృత్యువాత పడే అవకాశముందన్నారు. అటువంటి వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని చెప్పారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారకూడదని హితవు పలికారు. విద్యా సంస్థల్లో ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా తమకు సమాచారం అందించాలని ఆస్మా ఫర్హీన్ సూచించారు. సీఐ రాజశేఖరనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.శైలజారాణి, ఎస్ఐ నాగలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ మజ్జి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

స్వామి వివేకానంద మాట ఏబీవీపీ బాట



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

విజయనగరం: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మయూర కూడలి నుంచి గురజాడ గ్రంథాలయం వరకు ర్యాలీ చేసి అనంతరం వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర ప్రతినిధి రాజాన రమణ మాట్లాడుతూ భారత దేశం గొప్పతనం ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. ఆయన అడుగు జాడల్లో ప్రతి విద్యార్థి నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వంశీ కుమార్, అనిల్, కళాశాల విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

కంటి సమస్యలపై అలసత్వం తగదు

విజయనగరం ఫోర్ట్: కంటి సమస్యలపై అలసత్వం తగదని డాక్టర్ లక్ష్మి అన్నారు. పట్టణంలోని 11వ వార్డు సచివాలయ పరిధిలోని ఉల్లివీధిలో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం అవ్వతాతలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం వల్ల ఎంతో మంది కంటి సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు కంటి అద్దాలు, శస్త్రచికిత్సలు చేయింస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సుహాసిని, ఆశవర్కర్ డి.కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సాహితీ దిగ్గజం గురజాడ



గురజాడ స్వగృహంలో విగ్రహానికి పూలమాల వేస్తున్న చల్లా రామకృష్ణ, తదితరులు

విజయనగరం టౌన్: ప్రపంచ ప్రఖ్యాత సాహితీ దిగ్గజం మహాకవి గురజాడ వెంకట అప్పారావు అని ఆంధ్ర విశ్వవిద్యాలయం గాంధేయ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ చల్లా రామకృష్ణ కొనియాడారు. మంగళవారం గురజాడ స్వగృహాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురజాడ గొప్ప సంఘ సంస్కర్త మాత్రమే కాకుండా బహుముఖ ప్రజ్ఞాశాలి అని అభివర్ణించారు. కార్యక్రమంలో భాషావేత్త డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్, గురజాడ ఇందిర పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యం

డెంకాడ: ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ప్రజల వద్దకే వైద్య సేవలు తీసుకువచ్చారని రాష్ట్ర టీబీ నివారణ విభాగం రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ అన్నారు. మండలంలోని పినతాడివాడ గ్రామంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు, యాప్‌లో నమోదు తదితర వాటిపై డాక్టర్ భవాని, ఏఎన్ఎం జ్యోతిలను ఆరా తీశారు. అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోనే రోగులకు ప్రభుత్వ వైద్య సేవలు డాక్టర్ల ద్వారా అందించాలన్న మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. నిస్సహాయ స్థితిలో ఉన్న అవసరమైన రోగులకు వారి వద్దకు వెళ్లి ఆరోగ్య క్షేమాలు తెలుసుకుని, సేవలు అందిస్తే వారికి మేలు చేసినవారమవుతామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ రామేశ్వరి ప్రభు, 104 వైద్యాధికారి రాంగాంధీ, ఎంపీహెచ్ఎస్ గురుభక్తులు, సీహెచ్ఓ యేసయ్య, టీబీ నివారణ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి



ఏఎస్ఎమ్ఎస్ పనితీరును పరిశీలిస్తున్న జెడ్పీటీసీ సన్యాశినాయుడు

నెల్లిమర్ల రూరల్: భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రతి ఒక్కరు విద్యుత్‌ను పొదుపుగా వాడాలని జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాశినాయుడు అన్నారు. మండలంలోని కొండవెలగాడ గ్రామంలో ఆటోమెటిక్ స్ట్రీట్ లైట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ పనితీరును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో గ్రామంలో ఏఎస్ఎమ్ఎస్‌ను ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో 300 ఎల్ఈడీ బల్బులు ఉండగా వీధి లైట్లను ఎవరూ ఆన్, ఆఫ్ చేయకుండానే పని చేస్తుందన్నారు. విద్యుత్‌ను ఆదా చేసేందుకే ఈ విధానాన్ని అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మొయిద అక్కోజీ, వల్లూరి రాము, కార్యదర్శి యర్రా రమణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి మీడియా



పౌర సంబంధాల శాఖ అధికారి రమేష్‌ను సత్కరిస్తున్న వాజీ చానెల్ ప్రతినిధులు

విజయనగరం టౌన్: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మీడియా వ్యవహరిస్తోందని, ఆ విషయంలో వాజీ చానెల్ సఫలీకృతమైందని పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి.రమేష్ పేర్కొన్నారు. మంగళవారం వాజీ చానెల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని యూట్యూబ్ సబ్‌స్క్రైబర్స్ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమస్యలను పరిష్కరించడంలో తన దైన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయన్ను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో వాజీ చానెల్ ప్రతినిధులు సముద్రాల గురుప్రసాద్, కెఆర్‌కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీజే క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మైనార్టీ వెల్ఫేర్ అధికారి చంద్రశేఖర్

విజయనగరం టౌన్: మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) సంస్థ క్యాలెండర్‌ను జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి చంద్రశేఖర్ మంగళవారం ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. సంస్థ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఒక వారధిగా సంస్థ పని చేస్తుందన్నారు. సమాజంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరుస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెహమ్‌తుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ పేరు, మైనారిటీ నాయకులు షరీఫ్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని వివరిస్తూ..



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: నగరంలోని 4వ డివిజన్ పరిధిలో లక్ష్మీ గణపతి కాలనీలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. కోలగట్లకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి మంగళ హారతులు పట్టారు. అనంతరం కోలగట్ల ఇంటింటికి వెళ్లి పథకాలను వివరించారు. ప్రజలను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలను అడిగారు. మేయరు వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బృహత్తరమైందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకుంటున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. స్థానిక కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, ఫ్లోర్ లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు బొట్టా భాస్కరరావు, ముచ్చు శ్రీనివాసరావు, అప్పలరాజు రెడ్డి పాల్గొన్నారు.

బాలసదన్‌లో పోస్టుల భర్తీకి చర్యలు

- రాష్ట్ర బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ అప్పారావు

విజయనగరం ఫోర్ట్: బాలసదన్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. స్థానిక బాలసదన్‌ను మంగళవారం సందర్శించారు. మెనూ ప్రకారం సరైన సమయంలో భోజనాలు అందించాలన్నారు. కేంద్రంలో మౌలిక సదుపాయాల కొరత ఉందని, త్వరలో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సిబ్బంది అంకిత భావంతో పని చేయాలన్నారు.

ప్రజా శ్రేయస్సే ధ్యేయం



సామాజిక భవనంలో ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్నామని ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పేర్కొన్నారు. నగరంలోని మూడవ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బోరు బావితో పాటు నాల్గవ డివిజన్‌లో నూతనంగా నిర్మించన కమ్యూనిటీ హాల్‌ను నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్‌లు వజ్రపు సత్యగౌరీ, మారోజు శ్రీనివాసరావులతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ నాల్గవ డివిజన్‌లో గడిచిన మూడున్నరేళ్ల కాలంలో రూ.3 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కీలక పాత్ర పోషించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు కృతజ్ఞతలు తెలిపారు. నగర అభివృద్ధే ధ్యేయంగా తామంతా కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ ఎస్‌వీవీ రాజేష్, పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు మానసికంగా ధృడంగా ఉండాలి

విజయనగరం క్రైమ్: విద్యార్థులు మానసికంగా ఆరోగ్యంగా ధృడంగా ఉండాలని ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ బి.మధుకుమార్ పిలుపునిచ్చారు. కార్పొరేషన్ పరిధిలో ఎంఎస్ఎన్ జూనియర్ కళాశాలలో మంగళవారం మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాన్ని పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల రవాణాపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని, అందుకు టోల్ ఫ్రీ నంబరు 14500కి కాల్ చేసి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యన్నారాయణ, సిబ్బంది వెంకటరమణ, అనంతరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల ఔదార్యం



పేదలకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న శ్రావణి

విజయనగరం:

ప్రతి ఇంట సంక్రాంతి పండగ అందరూ చేసుకోవాలని అప్పుడే నిజమైన సంక్రాంతి అని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం కార్యాలయ భవనం కన్యకా పరమేశ్వరి అమ్మవారి టెంపుల్ మేడ మీద ఆర్య వైశ్య పేదలకు నిత్యవసరాలు పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ ఆర్య వైశ్యులు సంపాదించిన సొమ్ములో కొంత మొత్తాన్ని సమాజసేవ కోసం వినియోగిస్తారని ఆమె అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 60 మంది పేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. ప్రాజెక్టు చైర్మన్ రవ్వా శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెత్స సత్యనారాయణమూర్తి, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాష్,జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్ పాల్గొన్నారు.

సేవాభావాన్ని కొనసాగించడం అభినందనీయం

పూర్వీకులు అలవరిచిన సేవాభావాన్ని నేటి తరం ఆర్య వైశ్యులు కూడా కొనసాగించడం ఎంతైనా అభినందనీయమని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఈశ్వర్ కౌశిక్ అన్నారు. కస్పా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో నిరుపేద ఆర్యవైశ్యులకు ధనుర్మాస సంక్రాంతి సంబరాల నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు వెత్స శ్రీనివాసరావు, కార్యదర్శి ముత్యాల నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ చైర్మన్ పూసర్ల మణికంఠ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలి

విజయనగరం పూల్‌బాగ్: ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని డీబీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు కోరారు. దళిత బహుజన శ్రామిక యూనియన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2023 జనవరి 23తో 10 సంవత్సరాల కాలపరిమితి ముగుస్తున్నందున ఈ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జనవరి 12న వైజాగ్‌లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయి ఈశ్వరరావు, యూనియన్ శ్రామిక మహిళా విభాగం కన్వీనర్ పి.సత్యవతి, డొమెస్టిక్ వర్కర్స్ ఫారం ఇండియా కో ఆర్డినేటర్ కె వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ మెంబర్ కొత్తపల్లి స్వప్న, సురగాల యమున, కింతాడ పార్వతి తదితరులు పాల్గొన్నారు.